# జార్ఖండ్ పథల్‌గడీ ప్రాంతాల్లో ప్రతి పదిమంది ఆదివాసీలలో ఒకరిపై దేశద్రోహ నేరం

**ఆదివాసీల** రాజ్యాంగబద్ధ హక్కుల అతిక్రమణకు వ్యతిరేకంగా, దేశద్రోహ నేర చట్టాన్ని నిర్బంధానికి సాధనంగా ఉపయోగించ టానికి వ్యతిరేకంగా ప్రజలు నిలవాలి!

జార్ఖండ్‌లోని వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు నేడు (22-7-2019) రాజ్‌భవన్ వద్ద కుంతీజిల్లాలో ఆదివాసీల హక్కుల అతిక్రమణలకు వ్యతిరేకంగాను, దేశద్రోహ నేరం క్రింద నిర్బంధం అమలుచేయటానికి వ్యతిరేకంగాను నిరసన తెలియజేయటానికి సమీకృతమైనారు. జార్ఖండ్ జనాధికార్ మహాసభ నిర్వహణలో ధర్నా నిర్వహించబడింది. అనేకమంది కార్యకర్తలు, ప్రజాసంఘాలు ఈ సంస్థలో భాగస్వాములుగా వున్నారు. ఎన్నో ప్రజాసంఘాలు ఈ ధర్నాలో పాల్గొన్నాయి. ఆదివాసీ మహిళల నెట్‌వర్క్, సమాజ్‌వాదీ జనపరిషత్, రైట్ ఫుడ్ క్యాంపెయిన్, బగీచా, జనసంఘర్ష్ సమితి, టిఆర్‌టిపి, జార్ఖండ్ కిసాన్ పరిషత్, ఎన్.ఎ.పి.ఎం., విస్తాపన్ విరోధి జన వికాస్ ఆందోళన్, నేషనల్ డొమెస్టిక్ వర్కర్స్ యూనియన్, అధికార్‌మంచ్, సర్వోదయ మిత్రమండల్ తదితర సంస్థలు ఈ ధర్నాలో పాల్గొన్నాయి. రాష్ట్రంలోని అనేకమంది కార్యకర్తలు అరవింద్ అవినాష్, జీన్‌డ్రెన్, బి.బి.చౌదరి, సిరాజ్‌దత్తా, జిరోమ్‌కుజుర్, ఎలీనాహోరో, బినీత్‌ముందు, డేవిడ్‌సాల్మన్, అంబికా యాదవ్, జెసింటా కెర్‌కెట్టా, రణ్‌జీత్‌కిండో, సరోజ్‌హేంబ్రం, వినోద్‌కుమార్, జార్జ్‌మోనిప్పలి, విశ్వనాథ్ ఆజాద్, సుష్మాబిరూలీ ఈ ధర్నాలో పాల్గొన్నారు.

గత రెండు సంవత్సరాలలో పలు ఆదివాసీ గ్రామాల్లో ప్రధానంగా కుంతీ, ఆర్కీ, ముర్హు బ్లాకుల్లో వెలసిన పథల్‌గడీలు-ముండాజాతి సాంప్రదాయాలు 5వ షెడ్యూలు కల్పించిన హక్కులు మరియు పంచాయితీ చట్టం (పిఇఎస్ఎ) (షెడ్యూల్డు ఏరియాలకు విస్తరించినది) అనుసారం గ్రామాల ముఖద్వారాల్లో పెద్ద రాతి ఫలకాలు వెలిశాయి. గిరిజనులకు కల్పించబడ్డ చట్టబద్ధ హామీలు, గ్రామసభచే చేయబడ్డ తీర్మానాలు ఆ ఫలకాలపై పొందుపరచబడినాయి. రాజ్యాంగంలోని సెక్షన్లను, పెసా వంటి ఆదివాసులకు రక్షణ కల్పించే చట్టాలు ఆ ఫలకాలపై ముద్రించబడ్డాయి. ఆదివాసీలు ఎక్కువగా వుండే ప్రాంతాలలో గ్రామసభ యొక్క స్వయం పరిపాలనను గుర్తించాలని కూడా అందులో వుంది. ఉదాహరణకు ఆదివాసీలకు వారి భూమి, అడవి, నీరుపై ప్రాథమిక హక్కు వున్నది. బయటివారికి ప్రవేశాన్ని నిరాకరించటం వంటి స్థానికంగా ఏర్పాటు చేసుకున్న రూల్స్ కూడా వాటిపై వున్నాయి. రాజ్యాంగబద్ధమైన హామీలకు సంబంధించిన కొన్ని వ్యాఖ్యానాలు, ఆ రాతి ఫలకాలపై పొందుపరచబడినవి అసాధారణమైనవి, ఆచరణకు అసాధ్యమైనవి కూడా.

ఈ వ్యాఖ్యాలనాలపై, వారి డిమాండ్లపై ఆయా గ్రామాల ప్రజలతో చర్చించటానికి బదులుగా ప్రభుత్వం వారిపై హింసను, నిర్బంధాన్ని ప్రయోగించింది. ఈ పథల్‌గడీలు ఏర్పాటు చేసుకున్న గ్రామాలపై 2018లో పోలీసులు పలుమార్లు దాడులు చేశారు. పథల్‌గడీ వేడుక సందర్భంగా ముర్హులోని ఘాఘ్రా గ్రామంపై దాడిచేశారు. ఇళ్ళను ధ్వంసం చేశారు. పిల్లలు, మహిళలతో సహా ప్రజలను విపరీతంగా కొట్టారు. ఒక చెముడు మనిషిని చావబాదారు. ఒక గర్భిణీ స్త్రీని ఇష్టంవచ్చినట్లు కొట్టటంతో ఆమెకు కాన్పు అయి బిడ్డ వైకల్యంతో జన్మించింది. ఇంకా అనేక ఇతర పథల్‌గడీ గ్రామాలకూ పోలీసుల హింసను చవిచూశాయి. ఈ రెండేళ్ళ కాలంలో, తమను 'ప్రశ్నిస్తున్నారనే' పేరు పెట్టి ఎవరో కొందరిని పోలీసులు ఎంపిక చేశారు. గ్రామసభల అనుమతి లేకుండానే 9 స్కూలు భవనాల్లో, రెండు కమ్యూనిటీ భవనాల్లో పోలీసు క్యాంపులు వెలిశాయి.

పథల్‌గడీ అంటేనే రాజ్యాంగాన్ని వక్రీకరించేదిగా చిత్రిస్తూ పోలీసులు ముప్ఫైవేల మంది ప్రజలపై దేశద్రోహ నేరంతో సహా అత్యంత కఠిన చట్టాలనుపయోగించి కేసులు పెట్టారు. ప్రభుత్వం ప్రకారం మూడు బ్యాకులలోని 10% ప్రజానీకం దేశద్రోహులు. ఆ ప్రాంతాల ప్రజలు తమ హక్కుల ఉల్లంఘనల గురించి స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితి కూడా లేకుండాపోయింది, కేసులు పెడతారనే భయంతో. జీన్‌డ్రీజ్ ధర్నా నుద్దేశించి ప్రసంగిస్తూ "ఆదివాసీల అహింసాత్మక, చట్టబద్ధమైన డిమాండ్లకు జార్ఖండ్ ప్రభుత్వం పథల్‌గడీ ఉద్యమంపై పాశవిక పద్ధతుల్లో ప్రతిస్పందించింది. కుంతీలో స్వయంపాలన అన్నది అంగీకరించాలి, వేడుక చేసుకోనివ్వాలి" అన్నారు.

ఆదివాసీల హక్కులు నిరాకరింపబడు తున్నాయని ప్రశ్నించిన ప్రజలను కూడా ప్రభుత్వం దేశద్రోహులుగానే చూస్తోంది. పథల్‌గడీ గ్రామాల్లో ప్రభుత్వ చర్యలను, ఆదివాసీల హక్కులపై దాడులను సోషల్ మీడియాలో ప్రశ్నించిన 20 మంది కార్యకర్తలు, రచయితలు, జర్నలిస్టులపై జార్ఖండ్ ప్రభుత్వం కేసులు బనాయించింది. ఇటీవలే వారిలో నలుగురిపై స్టాన్‌స్వామి, వినోద్‌కుమార్, అలోకా కుజుర్, రాకేష్ రోషన్‌కిడో నిరంతరం ఆదివాసీల హక్కుల కొరకు పోరాడుతున్న వారు. వారిపై అరెస్టు వారంట్లు జారీ అయ్యాయి. ప్రముఖ కవి జెసింటా కేర్‌కెట్టా ఇలా అన్నారు "భిన్నాభిప్రాయాలు ప్రకటించిన వారిని దేశ ద్రోహులుగా ముద్రవేయటాన్ని ప్రభుత్వం వెంటనే ఆపివేయాలి. ఇది భావప్రకటనా స్వేచ్ఛను హరించటమే".

కుంతీ ప్రజలు పథల్‌గడీల ద్వారా దృఢంగా నిలబడటం వెనుక మూలాలు చాలా బలంగా వున్నాయి. జార్ఖండ్‌లో ఆదివాసీలపై దోపిడికి, వారి భూములు పరాయీకరణ చెందటానికి సుదీర్ఘ చరిత్ర వుంది. 1951- 1995 మధ్యలో వారి భూములు పరాయీకరణ చెందిన ఫలితంగా కనీసం పదిహేను లక్షల మంది ప్రజలు వారి ప్రాంతాలనుండి వెళ్ళగొట్ట

బద్దారన్నది ఒక పరిమొత అంచనా మాత్రమే. వారిలో 41% మంది గిరిజనులు గత కొద్ది దశాబ్దాల్లోనే కోయల్‌కోరో హైడ్రో ఎలక్ట్రిక్ డ్యాం, ఏర్సిలర్ మిట్టల్ స్టీల్ ప్లాంటు వంటి వివిధ ప్రాజెక్టులకోసం గిరిజనుల భూములను బలవంతంగా కొనటం జరిగింది. ఈ రెండు ప్రాజెక్టులు ప్రజానిరసనల ఫలితంగా ఆపివేయ బడ్డాయి. ఆదివాసీల ప్రత్యేక సామాజిక, సాంస్కృతిక అస్తిత్వాన్ని కాపాడటంలో రాష్ట్ర వైఫల్యానికి వ్యతిరేకంగా దీర్ఘకాలంగా అనేక ఫిర్యాదులు వున్నాయి కూడా.

గత ఐదు సంవత్సరాలుగా, రాష్ట్రవ్యాప్తంగా ఆదివాసీల రాజ్యాంగబద్ధ హక్కులపై నిరంతర దాడి జరుగుతున్నది. వివిధ చట్టాలలో గ్రామసభ అధికారాలను తగ్గించే ప్రయత్నాలెన్నో జరిగాయి. భూములపై ఆదివాసీలకు గల హక్కులను కాపాడే చోటానాగపూర్ చట్టం, సంతాలు కౌలుదారీ చట్టాలను బలహీనపరచటానికి ప్రభుత్వం పదేపదే ప్రయత్నించింది. ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్ విధానాన్ని కూడా రూపొందించి, గ్రామసభ ద్వారా సేకరించిన భూమిని ప్రజల అనుమతి లేకుండానే కార్పొరేట్లకు కట్టబెట్టాలను కుంటున్నది.

ఒకవైపు బిజెపి రాష్ట్రప్రభుత్వం 5వ షెడ్యూలు కల్పించిన హక్కులను ఎడాపెడా ఉల్లంఘిస్తున్నది. పెసా(పిఇఎస్ఎ) చట్టాన్నయితే అసలు అమలే చేయటం లేదు. మరోవైపు ప్రధాని నరేంద్రమోడీ పార్లమెంటులోకి వెళ్ళే ముందు రాజ్యాంగ ప్రతికి మోకరిల్లి వార్తా కథనాలను సృష్టించే పనిలో నిమగ్నమై వున్నాడు.

ఆదివాసీ మహిళల నెట్‌వర్క్ ప్రతినిధి ధర్నా చివరలో ప్రసంగిస్తూ ఇలా అన్నారు "ఆదివాసీ హక్కుల ఉల్లంఘన, మహిళలపై దాడులు, మూకదాడుల వంటి రూపాలలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మానవహక్కుల అతిక్రమణను రాష్ట్రప్రభుత్వం వెంటనే నిలువరించాలి". టి.ఆర్.టి.సి ప్రతినిధి రంజిత్‌కిండో మాట్లాడుతూ "ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మనం నిరంతరం పోరాడాలి. ప్రజాస్వామ్యం కొరకు అది తప్పనిసరి" అన్నారు. ధర్నా ముగింపులో జార్ఖండ్ జనాధికార్ మహాసభ ఈ క్రింది డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని గవర్నరుకు ఇచ్చింది.

- పేర్లు కూడా తెలియని వేలాదిమంది కుంతీప్రజలపై, కార్యకర్తలపై దేశద్రోహం క్రింద బనాయించిన తప్పుడు కేసులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించు కోవాలి. ఎఫ్.ఐ.ఆర్‌లో పేర్లు పేర్కొన్న వారిపై గల ఆరోపణలపై న్యాయవిచారణ జరిపించాలి. వారిపై కేసులు బనాయించ టానికి గల ఆధారాలను, వాటికి సంబంధించిన విచారణలను ప్రజల ముందు బహిర్గతం చేయాలి.
- ఘాఘ్రాలోను, ఇతర గ్రామాలలోను రక్షణ దళాలు సాగించిన హింసాకాండపై న్యాయ విచారణ జరిపించి, అందుకు బాధ్యులైన వారిని శిక్షించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఈ గ్రామాలలో ఎవరిపైనైతే హక్కుల ఉల్లంఘన జరిగిందో వారికి పరిహారం ఇవ్వాలి.
- పథల్‌గడీ గ్రామాలతోనూ, ఆదివాసీ సంఘాలతోను, రాజ్యాంగ నిపుణులతోను చర్చలు ప్రభుత్వం చొరవ తీసుకోవాలి.
- 5వ షెడ్యూలులో కల్పించిన హక్కులను, పెసా చట్టాన్ని అమలు చేయటానికి మనసా వాచా కర్మణా ప్రభుత్వం వెంటనే పూనుకోవాలి.

ooo